

పోతులబోగుడలో కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

**- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

వట్‌పల్లి, జూన్ 19: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. పోతులబోగుడలోని ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రతిపక్ష పార్టీలకు కనువిప్పు కలిగిస్తున్నాయన్నారు. విమర్శించే ఆవకాశం లేకుండా అభివృద్ధి కండ్లకు కట్టినట్టు కనబడుతున్నదన్నారు. ప్రజలు గ్రామాల్లో జరుగుతున్న మర్పులను గమనించే బీఆర్ఎస్ పార్టీలోకి వలుసలుగా వస్తున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సమ ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో వరం అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, నాయకులు యాదగిరి, శ్రీకాంత్, అనిల్ తదితరులు ఉన్నారు.

# క్షతగాత్రులను దవాఖానకు తరలించిన ఎమ్మెల్యే



క్షతగాత్రులను దవాఖానకు తరలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, జూన్19: మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం సాయంత్రం పాపన్నపేట పర్యటన ముగించుకుని వెళ్తుండగా పాపన్నపేట, మిన్పూర్ గ్రామాల మధ్య జరిగిన ఆటో ప్రమాదాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఆగి క్షతగాత్రులను పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తమ ఎస్కార్ట్ వాహనంతో పాటు అంబులెన్స్ లో పంపించారు. తమ వెంట ఉన్న బీఆర్ఎస్ నాయకులను వారి వెంట పంపి అవసరమైతే మెద క్ లేకుంటే హైదరాబాద్ దవాఖానకు తరలించి వారి యోగక్షేమాలు పరిశీలించాలని సూచించారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, జూన్ 19: ఈ నెల 22న పటాన్‌చెరు పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో జన సమీకరణ కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అమీన్‌పూర్ మండల, మున్సిపల్ పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ స్వగృహంలో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క బీఆర్ఎస్ ప్రతినిధి, కార్యకర్త, నాయకులు సుమారుగా 25వేల మందిని తరలించాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్లకు ఎస్పీ అభినందనలు

సంగారెడ్డి, జూన్19: జిల్లాలో ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉద్యోగోన్నతి పొందారు. ఇన్‌స్పెక్టర్లుగా బాధ్యతల్లో చేరనున్న ముగ్గురు అధికారులను ఎస్పీ రమణకుమార్ అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పన్నెండేండ్లుగా విధులను సక్రమంగా నిర్వహించి ఎలాంటి రిమార్క్ లేకుండా బాధ్యతలు నిర్వర్తించి ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగోన్నతి పొందడం సంతోషకరమన్నారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో డీసీఆర్‌బీ బాలస్వామి, అమీన్‌పూర్ గణేశ్, జహీరాబాద్ రూరల్ పరమేశ్వర్ ఉన్నారు.



ఇన్‌స్పెక్టర్లను అభినందించిన ఎస్పీ రమణకుమార్

# అల్లరి

ALLARI

## చెప్పుకోండి

1. వృద్ధాప్యాన్ని అధ్యయనం చేసే శాస్త్రం పేరు ఏమిటి?
2. 'చీమలు' ఎవరి రచన?
3. టైఫాయిడ్ మానవ శరీరంలో ఏ భాగానికి వస్తుంది?



## జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.



# మొసలి ఆపద

**ఒక** మడుగులో కొన్ని చేపలు, కప్పలతోపాటు ఒక మొసలి ఉండేది. అది చాలా మంచిది. ఆ మడుగులో ఎన్ని జంతువులు నీళ్లు తాగడానికి వచ్చినా.. ఆ మొసలి ఏమీ అనేది కాదు. ఇతరులు ఇచ్చిన ఆహారంతో, అప్పుడప్పుడూ పండ్లతో కడుపు నింపుకొనేది తప్ప.. జంతు హింస చేసేది కాదు. ఒకసారి ఆ మొసలి బిడ్డ ఒడ్డు పైకి వెళ్లింది. అప్పుడే అనుకోకుండా దానిని ఒక చిరుతపులి చూసి పట్టుకున్నది. అప్పుడు ఆ చిన్న మొసలి.. ''అమ్మా! అమ్మా'' అని బిగ్గరగా అరిచింది. బిడ్డ అరుపులు విన్న మొసలి.. ''అయ్యో! నా బిడ్డకు ఆపద వచ్చింది. నేను ఇంతవరకూ ఎవరికీ హాని చేయలేదు. నాకెందుకు ఈ విపత్తు? నా బిడ్డను చిరుతపులి బారినుంచి ఎలా కాపాడుకునేది?'' అంటూ బాధపడ సాగింది. ఇంతలోనే చిరుతపులి దగ్గరికి దాని బిడ్డ వచ్చింది. ''అమ్మా! అమ్మా! నాకు ఈ రోజు జింక మాంసం కావాలి. ఈ మొసలి మాంసం అక్కర్లేదు. నువ్వు వెంటనే నాకు జింకపిల్ల మాంసం తెచ్చిపెట్టు'' అని అడిగింది. అప్పుడు చిరుతపులి ''అయ్యో బిడ్డా! ఈ అడవిలో వేటగాళ్లు జింకలన్నిటినీ వేటాడి.. ఒక్క జింక కూడా కనిపించకుండా చేశారు. అందుకే ఈ మొసలిని మనకు ఆహారంగా పట్టుకున్నాను. ఇది కూడా నేలపైన ఉండటం వల్ల నాకు దొరికింది. ఇదే నీటిలో ఉండి ఉంటే దీనికే నేను భయపడాల్సి వచ్చేది'' అన్నది. అప్పుడు బుల్లి చిరుత.. ''అమ్మా! నాకు అదంతా అనవసరం. ఇప్పుడు నాకు జింక మాంసం తెచ్చిపెట్టు. నేను ఇక్కడికి వచ్చేటప్పుడు అక్కడ ఒక జింక గెంతుతూ కనిపించింది'' అన్నది. అది విన్న చిరుతపులి మొసలి పిల్లను వదిలిపెట్టి.. జింక వేట కోసం తన బిడ్డ చూపిన వైపు వెళ్లింది. వెంటనే మొసలి పిల్ల 'బతుకు జీవుడా!' అంటూ తిరిగి నీటిలోకి దూకి.. తల్లి దగ్గరికి చేరుకుంది. అప్పుడు, ఆ మొసలి ఎంతో సంతోషించి.. 'నా మంచితనమే బుల్లి చిరుత రూపంలో వచ్చి నా బిడ్డను కాపాడింది. లేకుంటే ఆ సమయంలో చిరుతపులి బిడ్డ రావడం ఏమిటి? జింక మాంసం అడగడం ఏమిటి? దాని మాట విని చిరుతపులి నా బిడ్డను వదిలిపెట్టడం ఏమిటి? ఇదంతా నా మంచితనం వల్లనే జరిగింది' అనుకున్నది. 'ఇకముందు కూడా నేను మంచి పనులే చేస్తాను. అందువల్ల తాత్కాలికంగా కష్టాలు వచ్చినా.. చివరికి మంచే జరుగుతుంది' అనుకొని.. తన బిడ్డతోపాటు నీటి లోపలికి వెళ్లిపోయింది.


కథ

**• సంగనభట్ల చిన్న రామకిష్టయ్య**





## పెద్దల మాట



చిన్న పనులను నిర్లక్ష్యంగా చేసేవారు.. జీవితంలో పెద్ద విజయాలను సాధించలేరు.

**• ఆల్బర్ట్ ఐన్‌స్టీన్**

## టంగ్ ట్విస్టర్స్

To begin to toboggan first buy a toboggan, but don't buy too big a toboggan. Too big a toboggan is too big a toboggan to buy to begin to toboggan.

## పదసోపానం

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

daughter

Ex : rat



## ఇంగ్లిష్ క్విజ్

What has a face and two hands but no arms or legs?

## జవాబులు

చెప్పుకోండి : 1. జెరంటాలజీ, 2. గుర్రం జాషువా, 3. పేగులకు
పూరించండి : dog, egg
ఇంగ్లిష్ క్విజ్ : A clock

## చిట్టి హ్యాండ్స్



**మహాదేవోజు సుస్మిత**
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా.



## పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.



□OG

□GG

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com